ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 28.01.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భువనేశ్వర్ లోని జనతా మైదాన్ లో ఉత్కర్ష్ ఒడిషా – మేకిన్ ఒడిశా సదస్సును ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ప్రారంభిస్తారు.
2. భారత్ – యుఎఇ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు పురోభివృద్ధి చెందుతూ చెప్పుకోదగ్గ పరివర్తన కనబరుస్తున్నాయని విదేశాంగశాఖ మంత్రి డాక్టర్ జైశంకర్ అన్నారు.
3. ఉత్తరాఖండ్ లో 38వ జాతీయ క్రీడలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ప్రారంభిస్తారు.
4. మహిళల ఒకరోజు క్రికెట్ లో భారత ఓపెనర్ స్మృతి మంధాన ఐసీసీ మహిళా 'క్రికెటర్ ఆఫ్ ద ఇయర్‌గా ఎంపికయ్యారు.

-------

**PM-ODISHA CONCLAVE**

భువనేశ్వర్‌లోని జనతా మైదాన్‌లో 'ఉత్కర్ష్ ఒడిశా : మేక్ ఇన్ ఒడిషా' సదస్సును ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ప్రారంభిస్తారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమ్మేళనానికి 20 దేశాలకు చెందిన 7 వేల 500 మంది ప్రతినిధులు హాజరవుతారు. ఈ సమ్మేళనం - చారిత్రాత్మకమని, శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థకు పునాది వేస్తుందని భావిస్తున్నారు. ఈ సదస్సు రైతులు, కార్మికులకు విస్తృత అవకాశాలను కల్పిస్తుంది. 3 లక్షల 50 వేల మందికి ఉపాధి కల్పించే 100కు పైగా అవగాహన ఒప్పందాలు ఈ సదస్సులో కుదరనున్నాయి.

**NSD**

## PM - US PREZ

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో రెండవసారి మాట్లాడి ఆయనను అభినందించారు. పరస్పర ప్రయోజనకరమైన, విశ్వసనీయ భాగస్వామ్యానికి భారత్, అమెరికాలు కట్టుబడి ఉన్నాయని నరేంద్రమోడీ సామాజిక మాధ్యమంలో తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం, ప్రపంచ శాంతి, శ్రేయస్సు, భద్రత కోసం రెండు దేశాలు కలిసి పని చేస్తాయని నరేంద్రమోదీ పేర్కొన్నారు.

- ఎన్ ఎస్ డి

## JAISHANKAR-UAE VISIT

విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జై శంకర్ మూడు రోజుల పర్యటన నిమిత్తంనిన్న UAEకి వెళ్లారు. ఈ పర్యటనలో UAE నేతలతో సమావేశమై ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని పర్యవేకించి/ ద్వైపాక్షిక సంబంధాలను మరించి బలోపేతం చేసేందుకు చర్చలు జరుపుతారు. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతమవుతుందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలియజేసింది. కాగా, విదేశాంగ మంత్రి ఈరోజు అబూదాబిలోని రైజిన్ మిడిల్ ఈస్ట్ ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తారు. అబూదాబిలోని భారత రాయబార కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ - యుఎఇ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు పురోభివృద్ధి చెందుతూ చెప్పుకోదగ్గ పరివర్తన కనబరుస్తున్నాయని అన్నారు.

- ఎన్ ఎస్ డి

## NATIONAL GAMES

ప్రధానమంత్రి నరేంద్రమోదీ 38వ జాతీయ క్రీడలను ఈనాడు ఉత్తరాఖండ్లో ప్రారంభిస్తారు. రాష్ట్ర రాజధాని డెహ్రాడూన్‌లో ఉన్న మహారాణా ప్రతాప్ స్టేడియంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. క్రీడల ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు గాను కేంద్ర మంత్రులు, భారతీయ ఒలింపిక్ సంఘం

ప్రతినిధులు, క్రీడాకారులు డెహ్రాడూన్ చేరుకుంటున్నారు. డెహ్రాడూన్ చేరుకున్న ఒలింపింక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉషకు ఉత్తరాఖండ్ రాష్ట్ర క్రీడా మంత్రి రేఖా ఆర్య విమానాశ్రయంలో స్వాగతం పలికారు. ఈ జాతీయక్రీడలు వచ్చే నెల 14 వరకు కొనసాగుతాయి. రాష్ట్రంలోని 8 జిల్లాల్లో ఉన్న 11 నగరాల్లో ఈ జాతీయ క్రీడలు నిర్వహించాలని ప్రతిపాదించారు. 35 క్రీడల్లో 47 విభాగాల్లో క్రీడాకారులు పోటీ పడనున్నారు.

**NSD**

## ADD PM VISIT

కాగా ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా, అలాగే క్రీడలు సజావుగా జరిగేలా గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. 10 వేల మందికి పైగా పోలీసులను మోహరించినట్లు రాష్ట్ర పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ నీలేష్ ఆనంద్ భర్నే పేర్కొన్నారు. పారామిలటరీ బలగాలను కూడా మోహరించామని, ఆటగాళ్లకు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఐజీపీ తెలిపారు.

- ఎన్ ఎస్ డి

## PRAYAGRAJ-KIREN RIJIJU

ప్రయాగరాజ్ లో మహా కుంభమేళా సందర్భంగా త్రివేణి సంగమంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పవిత్ర స్నానం చేశారు. ఈ సందర్భంగా రిజిజు మాట్లాడుతూ మీడియాతో మాట్లాడుతూ కోట్లాదిమంది ప్రజల విశ్వాసంతో మహా కుంభమేళా ముడిపడి ఉందని అన్నారు. త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించడం తన జీవితంలో మరిచిపోలేని రోజని మంత్రి చెప్పారు.

**-సౌండ్ బైట్ ....**

- ఎన్ ఎస్ డి

## REV FOREIGN SECY - CHINA

భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి నిన్న చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ – యిని బీజింగ్ లో కలుసుకున్నారు. మిస్రి చైనాలో రెండురోజుల పాటు పర్యటిస్తున్నారు. భారత్ –

చైనా మధ్య విదేశాంగ కార్యదర్శి ఉపమంత్రి యంత్రాంగ సమావేశంలో ఆయన పాల్గొంటున్నారు. రాజకీయ, ఆర్థికపరమైన అంశాలు, ప్రజల మధ్య సంబంధాలతో పాటు ఇరు దేశాల మధ్య సంబంధాలలో తదుపరి చర్యపై చర్చించాలనే నాయకత్వస్థాయి ఒప్పందం ఆధారంగా ఈ సమావేశం జరుగుతోంది.

- ఎస్ ఎస్ డి

## JHARKHAND-UNION STEEL MINISTER

కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్. డి. కుమారస్వామి బొకారాలో తన తొలి పర్యటన సందర్భంగా నిన్న బొకారో ఉక్కు కర్మాగారాన్ని సందర్శించారు. కేంద్ర మంత్రి ఝార్ఖండ్ లో రెండురోజుల అధికార పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన కొత్త ఎయిర్ సపరేషన్ యూనిట్ కు ప్రారంభోత్సవం చేశారు. ఇందువల్ల కర్మాగారంలో ఉత్పాదక పెరుగుతుందని చెప్పారు. ఉక్కు కర్మాగారం విస్తరణకు మంత్రి పర్యటన చాలా ముఖ్యమైన చర్యగా భావిస్తున్నారు. ఈ సందర్శనలో మంత్రి కర్మాగారంలో అన్ని విభాగాలను నిశితంగా పరిశీలించారు. బొకారో ఉక్కు కర్మాగారం విస్తరణకు సంబంధించి – సీనియర్ అధికారులు, కార్మిక సంఘాల నాయకులతో మంత్రి సంభాషించనున్నారు. ఈరోజు ధన్ బాద్ లో సెయిల్ కి చెందిన ఛస్నాలా ప్రాజెక్టును కుమారస్వామి సందర్శిస్తారు.

- ఎస్ ఎస్ డి

## INDIA NEPAL POST-EARTHQUAKE PROJECTS

నేపాల్ లో భూకంపం అనంతర పునర్నిర్మాణ ప్రాజెక్టులపై పురోగతిని సమీక్షించేందుకు భారత్ , నేపాల్ సంయుక్త ప్రాజెక్ట్ పర్యవేక్షణ కమిటీ (JPMC) 5వ సమావేశాన్ని నిన్న ఖాట్మండులో నిర్వహించారు. భారత ప్రతినిధి బృందానికి విదేశాంగశాఖ అదనపు కార్యదర్శి మును మహావార్ నాయకత్వం వహించగా, నేపాల్ ప్రతినిధి బృందానికి నేపాల్ ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ పద్మ కుమార్ మైనాలీ నేతృత్వం వహించారు. నేపాల్ లో 2015లో సంభవించిన వినాశకరమైన భూకంపం తర్వాత, పునర్నిర్మాణం కోసం సహాయంగా 250 మిలియన్ US

డాలర్లను భారత్ అందించింది. ఈ గ్రాంట్ 4 వేర్వేరు రంగాలకు కేటాయించగా, అందులో గృహనిర్మాణం, విద్య, ఆరోగ్యం, సాంస్కృతిక వారసత్వం పునరుద్ధరణ కోసం 100 మిలియన్ అమెరికా డాలర్లు, మిగతా మూడు రంగాలకు 50 మిలియన్లు కేటాయించారు.

- ఎస్ ఎస్ డి

## INDIA-CHINA BILATERAL

కాగా ద్వైపాక్షిక సంబంధాలను సుస్థిరపరచుకోవడానికి, పునర్నిర్మించుకోవడానికి విదేశాంగ కార్యదర్శి- ఉపమంత్రి యంత్రాంగం సమావేశంలో భారత్, చైనాలు అనేక చర్యలపై అంగీకరించాయి. కొత్త అవగాహనలలో కైలాష్ మానసరోవర్ యాత్ర పునఃప్రారంభం, రెండు దేశాల మధ్య ప్రత్యక్ష విమానాల పునరుద్ధరణ, ఇతర మధ్య సరిహద్దు నది డేటాను పంచుకోవడం వంటివి ఉన్నాయి. ఇప్పటికే ఉన్న ఒప్పందాల ప్రకారం కైలాష్ మానస సరోవర్ యాత్రను పునఃప్రారంభించేందుకు సంబంధించిన విధివిధానాలను సంబంధిత యంత్రాంగం చర్చిస్తుందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. సరిహద్దు నదులకు సంబంధించిన జలవనరుల సమాచారం, ఇతర సహకారాన్ని పునఃప్రారంభించడంపై చర్చించడానికి భారతదేశం-చైనా నిపుణుల స్థాయి మెకానిజం ముందస్తు సమావేశాన్ని నిర్వహించడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి.

## PALESTINE- GAZA

ఉత్తర గాజా నుండి తరలి వెళ్ళిన పదివేల మంది పాలస్తీనియన్లు అంతర్జాతీయ మధ్యవర్తుల మధ్యవర్తిత్వంతో కుదిరిన సంధితో తిరిగి స్వదేశం రావడం ప్రారంభించారు. ఈ సందర్భంగా నీరు, ఆహారం , వైద్య సామాగ్రి చాలా తక్కువగా ఉన్నందున తక్షణ మద్దతును అందించాలని మానవతా సహాయక బృందాలు కోరాయి. పాలస్తీనా ఎన్‌క్లేవ్‌కు మానవతా సహాయాన్ని అందించడానికి గాజా , ఈజిప్టు మధ్య రాఫా క్రాసింగ్‌లో సరిహద్దు సహాయ మిషన్‌ను మళ్లీ అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు యూరోపియన్ యూనియన్ తెలిపింది. ఇదిలా

ఉండగా, మొదటి దశ సంధిలో విడుదల కానున్న 33 మంది బందీలలో ఎనిమిది మంది చనిపోయారని హమాస్ తన జాబితాలో చూపించిందని ఇజ్రాయెల్ ప్రకటించింది.

## SMRITI MANDHANA - AWARD

భారత ఓపెనర్ స్మృతి మంధాన ఐసీసీ మహిళా ఒకరోజు క్రికెట్ లో 'క్రికెటర్ ఆఫ్ ద ఇయర్‌గా ఎంపికయ్యారు.  స్మృతి 2024లో కనబరచిన అత్యుత్తమ ప్రదర్శనకు గాను ఈ అవార్డుకు ఎంపికయ్యారు.  ఒక క్యాలెండర్ సంవత్సరంలో మునుపెన్నడూ లేనంత ఎక్కువ పరుగులు చేసి, 13 ఇన్నింగ్స్ లలో 747 పరుగులు చేశారు.  మహిళల విభాగంలో అత్యధిక పరుగులు సాధించిన క్రీడాకారిణులలో స్మృతి అగ్రస్థానంలో ఉన్నారు. స్మృతి మంధాన గతంలో కూడా 2018 , 2022లో ICC మహిళా క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యారు.

- **ఎస్ ఎస్ డి**

## CRICKET-IND VS ENG

గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా స్టేడియంలో జరిగే మూడవ టీ20 అంతర్జాతీయ పురుషుల క్రికెట్ మ్యాచ్ లో ఈరోజు భారత్, ఇంగ్లండ్ తో ఆడుతుంది. ఈ సాయంత్రం 7 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టు 2-సున్నాతో ఆధిక్యంలో ఉంది.

- ఎస్ ఎస్ డి

## PM NCC RALLY

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న సాయంత్రం న్యూఢిల్లీలోని కరియప్ప పరేడ్ మైదానంలో జాతీయ క్యాడెట్ కార్ప్స్ NCC వార్షిక  ర్యాలీలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ – ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం ద్వారా ఎన్నికలు జరగాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ అంశంపై యువత విస్తృత చర్చలు జరపాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న ఎన్నికల విధానం దేశాభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తోందని ప్రధానమంత్రి అన్నారు.

**NSD**

**JHARKHAND-UNION STEEL MINISTER**

Union Steel Minister HD Kumar Swamy on his maiden visit to Bokaro today inspected the Bokaro Steel Plant. Mr Swamy is on two-day official visit to Jharkhand. During his visit, he inaugurated a new Air Separation Unit. On this occasion, the minister said that this will help in increasing productivity by the steel plant. The visit of the Union Steel Minister to Bokaro Steel Plant is considered an important step in the expansion of the Steel company. During the visit, the Steel Minister closely inspected almost all the main units of the plant. A meeting and discussion with all the senior officials of the plant and union leaders is expected related to expansion matters. discussion related to expansion. the Steel Minister will also visit SAIL's colliery Chasnala project located in Dhanbad tomorrow. <> **Shilpi / Ranchi/MAIL/1939 HRS.**

**REV FOREIGN SECY - CHINA**

India and China today reviewed the state of bilateral relations comprehensively and agreed to take certain people-centric steps to stabilize and rebuild ties during the meeting of the Foreign Secretary-Vice Minister mechanism between India and China. Foreign Secretary Vikram Misri is on a two day visit to China for the meeting. External Affairs Ministry said the two sides decided to resume the Kailash Mansarovar Yatra in the summer of 2025. The relevant mechanism will discuss the modalities for doing so as per existing agreements. They also agreed to hold an early meeting of the India-China Expert Level Mechanism to discuss resumption of provision of hydrological data and other cooperation pertaining to trans-border rivers. The two sides agreed to take appropriate measures to further promote and facilitate people-to-people exchanges, including media and think-tank interactions. They agreed in principle to resume direct air services between the two countries. The relevant technical authorities on the two sides will meet and negotiate an updated framework for this purpose at an early date. The two sides recognize that 2025, being the 75th anniversary of the establishment of diplomatic relations between India and China, should be utilized to redouble public diplomacy efforts to create better awareness about each other and restore mutual trust and confidence among the public. The two sides will conduct a number of

commemorative activities to mark this anniversary.

Specific concerns in the economic and trade areas were discussed with a view to resolving these issues and promoting long-term policy transparency and predictability.

During his visit, Foreign Secretary called on Member of the Politburo of the Central Committee of the Communist Party of China, Director of the Office of Central Commission of Foreign Affairs and Foreign Minister Wang Yi, and Minister of the International Department of the Communist Party of China, Liu Jianchao.

**PRAYAGRAJ-KIREN RIJIJU**

Minority Affairs Minister Kiren Rijiju today took a holy dip in the Triveni Sangam in Mahakumbh, Prayagraj. Talking to the media he said that Mahakumbh is connected to the faith of crores of people. He added that taking a holy dip in the confluence of Ganga Yamuna and Saraswati River is a significant moment of his life.

**S/B- KIREN RIJIJU**

**https://x.com/ANI/status/1883848943630713081?t=91kYtalAfeYsWP-qPR-2bg&s=19**

Union Minister also congratulated Uttar Pradesh Chief Minister Yogi Adityanath and his team for the smooth administration of Mahakumbh.

**INDIA-CHINA BILATERAL**

India and China have agreed on a slew of measures during the meeting of the Foreign Secretary-Vice Minister mechanism to stabilize and rebuild bilateral ties. The new understandings include the resumption of Kailash Mansarovar Yatra, restoration of direct flights between the two countries and sharing trans-border river data among others. Foreign Secretary Vikram Misri, who was on a two day visit to China, attended the meeting. The External Affairs Ministry said in a statement, the relevant mechanism will discuss the modalities for resuming the Kailash Mansarovar Yatra as per existing agreements. The two sides also agreed to hold an early meeting of the India-China Expert Level Mechanism to discuss resumption of provision of hydrological data and other cooperation pertaining to trans-border rivers.

They also agreed to take appropriate measures to further promote and facilitate people-to-people exchanges, including media and think-tank interactions. They agreed in principle to resume direct air services between the two countries. The two sides recognize that 2025, being the 75th anniversary of the establishment of diplomatic relations between India and China, should be utilized to redouble public diplomacy efforts to create better awareness about each other and restore mutual trust and confidence among the public. They will conduct a number of commemorative activities to mark this anniversary. Specific concerns in the economic and trade areas were discussed with a view to resolving these issues and promoting long-term policy transparency and predictability. During his visit, the Foreign Secretary also called on Member of the Politburo of the Central Committee of the Communist Party of China, Director of the Office of Central Commission of Foreign Affairs and Foreign Minister Wang Yi, and Minister of the International Department of the Communist Party of China, Liu Jianchao.

**CRICKET-IND VS ENG**

In Men's Cricket, India will take on England in the third T20 International match at the Niranjan Shah Stadium in Rajkot, Gujarat today. The match will begin at 7 PM IST. The Suryakumar Yadav led Indian side are leading the five-match series, 2-nil. In the series opener, the Men in Blue crushed England by seven wickets at Kolkata. Put in to bat first, England were bundled out for just 132 runs. In reply, the hosts managed to chase down the target of 133 runs in just 12.5 overs. While in the second T20, India clinched a thrilling two-wicket win at the MA Chidambaram Stadium in Chennai. India success fully chased down the target of 166 runs in 19.2 overs for the loss of eight wickets.

**JAISHANKAR - UAE**

External Affairs Minister Dr. S. Jaishankar will deliver the keynote address at the inaugural session of Raisina Middle East in Abu Dhabi today. The Minister attended the 76th Republic Day celebrations hosted by the Indian Embassy in Abudhabi during his three-day bilateral visit to the UAE. Speaking on the occasion, he emphasised the

growing synergy between India and the UAE during the time when global order is undergoing significant transformation. He said, such times bring both challenges and opportunities and the true friendships are tested and strengthened. Dr Jaishankar highlighted the shared values and mutual trust that bind India and UAE. Dr. Jaishankar said, under the joint vision of Prime Minister Narendra Modi and President of the Emirate Sheikh Mohammed bin Zayed Al Nahyan, the partnership has achieved remarkable milestones. He assured the diaspora of India's commitment to improving their quality of life and expressed gratitude to the UAE government for its active support. UAE's Deputy Prime Minister and Minister of Foreign Affairs, Sheikh Abdullah bin Zayed Al Nahyan, Minister of Tolerance, Nahyan bin Mubarak Al Nahyan, Minister of State for Foreign Trade, Dr. Thani Bin Ahmed Al Zeyoudi attended the event.

**SMRITI MANDHANA - AWARD**

India opener in women's cricket, Smriti Mandhana, has been crowned the ICC Women's ODI Cricketer of the Year. Smriti was named ICC Women's ODI Cricketer of the Year for her outstanding performance in 2024. The India vice-captain, Mandhana, set new career standards in ODIs, scoring more runs than ever before in a calendar year, amassing 747 runs in 13 innings across 2024. Smriti's tally was the highest among the leading run-getters in Women's ODIs last year, far ahead of Laura Wolvaardt (697), Tammy Beaumont (554), and Hayley Matthews (469). She was previously honored as the ICC Women's Cricketer of the Year in 2018 and 2022 as well.

**INDIA NEPAL POST-EARTHQUAKE PROJECTS**

India and Nepal today held the 5th meeting of the Joint Project Monitoring Committee (JPMC) in Kathmandu to review progress on post-earthquake reconstruction projects. The Indian delegation was led by Munu Mahawar, Additional Secretary (North), while the Nepalese delegation was headed by Padma Kumar Mainalee, Joint Secretary of the Government of Nepal. The meeting acknowledged that India has committed 250 million US dollars in grant assistance for post-earthquake reconstruction in Nepal, after the

devastating earthquake of 2015. The grant was allocated to 4 different sectors; Housing, Education, Health and Cultural Heritage, with 100 million US dollars allocated for housing and 50 million for each of the other three sectors.

The meeting carried out a comprehensive review of the progress of the Government of India-assisted post-earthquake reconstruction projects in Nepal. It highlighted the successful completion of the projects agreed under the housing sector in 2021 and the education sector in 2024. In the health and cultural heritage sectors, both sides expressed satisfaction with the progress achieved and agreed to expedite the early completion of projects in these sectors. Additionally, both delegations acknowledged the significant socio-economic benefits of the reconstruction efforts, particularly in employment generation and extension of health and education facilities in remote areas. The Additional Secretary (North) also visited the Gusthal Mahavihar reconstruction project, a cultural heritage site located in Guita Tole, Lalitpur and reviewed the project's progress.Since the last JPMC meeting in October 2023, the Government of India has handed over 26 projects in the education sector including the Tribhuvan University Central Library in Kathmandu, 32 projects in the health sector and 3 projects in the cultural heritage sector, amounting to 335.08 crore Nepalese rupees. In addition, 43 projects in the health sector and 9 projects in the cultural heritage sector, amounting to 173.49 crore Nepalese rupees, have also been completed during this period. The Joint Project Monitoring Committee mechanism was set up in August 2017 to monitor the progress of these projects.

**PALESTINE- GAZA**

Tens of thousands of Palestinians displaced from northern Gaza began returning back to the heavily destroyed region after Israel lifted its closure under a fragile truce brokered by international mediators. The area, devastated by weeks of relentless bombardment, bears the scars of widespread destruction. Humanitarian aid groups have urged immediate support as water, food, and medical supplies remain critically low. The European Union said that it is ready to redeploy its border assistance mission

at the Rafah crossing between Gaza and Egypt to facilitate the delivery of humanitarian aid to the Palestinian enclave. Israel, meanwhile, announced that a Hamas list showed that eight of the 33 hostages to be released in the first phase of the truce are dead.

**ADD PM VISIT**

In Uttarakhand, the 38th National Games are starting in the state from tomorrow. In view of the visit of the Prime Minister, tight security arrangements have been made to ensure smooth functioning of the ceremony and the National Games. Inspector General of Police Law and Order of the state, Nilesh Anand Bharne mentioned that more than 10 thousand policemen will be deployed at the venues during the National Games. Along with this, paramilitary forces have also been deployed. He said that extensive security arrangements have been made for the players.

**---Byte- Nilesh Anand Bharne, IG, Law and Order, Uttarakhand<><>**

**PM - US PREZ**

Prime Minister Narendra Modi today spoke with US President Donald Trump and congratulated him on his historic second term. In a social media post, Mr Modi said India and US are committed to a mutually beneficial and trusted partnership. He said both nations will work together for the welfare of the people and towards global peace, prosperity, and security.

**PM-ODISHA CONCLAVE**

Prime Minister Narendra Modi will inaugurate the 'Utkarsh Odisha: Make in Odisha Conclave' tomorrow at Janata Maidan in Bhubaneswar tomorrow. More than 7,500 delegates, including many from 20 foreign countries, are going to attend the two-day conclave. Odisha is in all readiness to host the biggest business conclave ever. The conclave will prove to be a historic one and will lay a foundation for a strong and vibrant economy and create vast opportunities for farmers and labourers. More than 100 MoUs will be signed during the conclave, which has the potential to create employment for 3.5 lakh people.